## ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

### సేవా కార్యక్రమాలు నిర్వహించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి





**కొత్తగూడెం, జూలై 24 (తెలంగాణ వాణి):**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కొత్తగూడెంలో మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా రామవరం పట్టణ కేంద్రంలో మొక్క నాటి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హేమచంద్రపురంలోని అమ్మ అనాథ శరణాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, అన్నదానం నిర్వహించారు. శరణాలయంలోని వారికి స్వయంగా భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ, కేటీఆర్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిష్ సునీత, మాదాసు పద్మ, పాషా, లచ్చిరాం, షరీఫ్, మనోజ్, పూర్ణ, జగడం కిరణ్, ముద్దంగుల మహేష్, చింతకుంట్ల కేశవ్, జున్నూరు రాజేష్, భరత్, సచిన్, సమీర్, సోహెబ్, షణ్ముఖ సాయి, అమన్, వేణు, ఆసిఫ్, నరేష్, యశ్వంత్, నందిగామ కిరణ్, మహమ్మద్ పాషా, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అమ్మ అనాథ శరణాలయ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దళితులకు 15% రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలి

### జిల్లా కలెక్టర్‌కు బీజేపీ నాయకుల వినతిపత్రం



**కొత్తగూడెం, జూలై 24 (తెలంగాణ వాణి):**
తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో దళిత సామాజిక వర్గాలకు 15 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు చాపలమడుగు రాకేష్ బాబు మాట్లాడుతూ, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా దళిత జనాభాకు తగిన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో అమలవుతున్న విధానానికి అనుగుణంగా రాజకీయ రంగంలో కూడా 15 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వినతిపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కర్యదర్శి జటోత్ వెంకన్న నాయక్, మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రీ, చుంచుపల్లి మండల అధ్యక్షులు బలగం శ్రీధర్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు రాపాక రమేష్, మంగిలాల్, ఎస్సీ మోర్చ నాయకులు చంటి, సాత్విక్, మనీష్, రాజీవ్, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## రాపిడో వ్యవస్థను రద్దు చేయాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ వినతి



**కొత్తగూడెం, జూలై 24 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం ప్రాంతంలో విస్తరిస్తున్న రాపిడో (ఝజూఅసశీ) సేవలను రద్దు చేయాలని ఐఎన్‌టీయూసీ ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కనకం సూరిబాబు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేశారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సమక్షంలో ఈ వినతిని సమర్పించారు. శుక్రవారం వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం కొత్తగూడెంకు వచ్చిన ఉప ముఖ్యమంత్రిని బంగ్లాస్ విశ్రాంతి భవన్‌లో కలిసి, రాపిడో సేవల కారణంగా స్థానిక ఆటో డ్రైవర్లు తీవ్ర ఉపాధి సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని సూరిబాబు వివరించారు. పెరుగుతున్న ఇంధన ధరలు, వాహనాల నిర్వహణ ఖర్చులు, రుణాల భారం వంటి సమస్యలతో ఇప్పటికే ఇబ్బందులు పడుతున్న ఆటో కార్మికులకు రాపిడో వ్యవస్థ మరింత నష్టాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. ఆటో కార్మికుల సమస్యలను శ్రద్ధగా విన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ అంశాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు కనకం సూరిబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లంగి శ్రీనివాస్, నాయకులు రాజు, సర్వయ్య, రమేష్, శ్రీనివాస్, మౌలాలి, గట్టయ్య, పాషా, గంగులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి భవిష్యత్తుకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది

### సింగరేణిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టాలి: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క







**కొత్తగూడెం, జూలై 24 (తెలంగాణ వాణి):**
సింగరేణి సంస్థను లాభాల బాటలో నడిపించడం, పోటీ ప్రపంచంలో మరింత బలోపేతం చేయడం అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, యాజమాన్యం అందరి ఉమ్మడి బాధ్యత అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సింగరేణి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. శుక్రవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఎస్‌సీసీఎల్, టీఎస్‌జెన్‌కో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్‌సీసీఎల్ సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్ సంస్థ ప్రస్తుత పరిస్థితి, బొగ్గు ఉత్పత్తి, కొత్త గనులు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులు, భవిష్యత్ కార్యాచరణపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణకు సింగరేణి ఆత్మవంటిదని, 130 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ సంస్థను కాలానుగుణంగా ఆధునికీకరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రైవేట్ రంగ పోటీ పెరిగిన నేపథ్యంలో నాణ్యత, ఉత్పాదకత, సాంకేతికత, వ్యయ నియంత్రణపై దృష్టి సారించాలని సూచించారు. జెన్‌కోతో పాటు ఇతర విద్యుత్ సంస్థలకు నాణ్యమైన బొగ్గు సరఫరా చేయాలని, అవసరమైతే బొగ్గు వాషింగ్, శాస్త్రీయ బ్లెండింగ్ చేపట్టాలని ఆదేశించారు. సంస్థ లాభాల్లో ఉంటేనే కార్మికుల భవిష్యత్తు భద్రంగా ఉంటుందని పేర్కొన్నారు. కొత్త బొగ్గు బ్లాకుల అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు థర్మల్ పవర్, సోలార్, పంప్డ్ స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ స్టోరేజ్ వంటి గ్రీన్ ఎనర్జీ రంగాల్లోకి సింగరేణి విస్తరించాలని సూచించారు. అలాగే లిథియం, కోబాల్ట్, రేర్ ఎర్త్ వంటి క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో అవకాశాలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. సింగరేణి బోర్డు సమావేశాలు భవిష్యత్ విస్తరణ, పెట్టుబడులు, సాంకేతిక ఆధునికీకరణపై దృష్టి సారించే వేదికగా మారాలని, శాఖల మధ్య సమన్వయంతో పెండింగ్ అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఎల్-నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఎస్‌సీసీఎల్ సీఎండీ జ్యోతి బుద్ధ ప్రకాష్, టీఎస్‌జెన్‌కో సీఎండీ హరీష్, డైరెక్టర్ గౌతమ్ పొట్రూ, జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్లు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలి

### పాత పాల్వంచ 46వ డివిజన్‌లో పర్యటించిన కొత్వాల శ్రీనివాసరావు



**పాల్వంచ, జూలై 24 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికైన కార్పొరేటర్లు తమ డివిజన్లలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని పాల్వంచ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాత పాల్వంచ 46వ డివిజన్‌లో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, కార్పొరేషన్ అధికారులతో కలిసి గడియకట్ట, జెండాల బజార్, పాత మున్సిపల్ కార్యాలయం పరిసరాల్లో పర్యటించి స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ, వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పారిశుద్ధ్యం, నాణ్యమైన తాగునీటి సరఫరా, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, దోమల నివారణకు ఫాగింగ్ వంటి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కార్పొరేటర్లు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్వాల విమలాదేవితో పాటు పబ్లిక్ హెల్త్ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ దామెర్ల నరేష్, సిబ్బంది గంగుల త్రిదేవ్, యూసూబ్, డివిజన్ సభ్యులు షేక్ ఖాజామియా, సయ్యద్ కరీం, బూసి శ్రీను, మసనం శరత్, గోవిందరావు, పన్నాల రాంబాబు, హోటల్ శ్రీను, భాస్కర్, సత్యనారాయణ, హరి, తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయి.. బీజేపీ లడాయి

### ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి: బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి



**కొత్తగూడెం, జూలై 24 (తెలంగాణ వాణి):**
తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా బీజేపీ కార్యాలయంలో యువ మోర్చా, మహిళా మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో "ఫీజు బకాయి.. బీజేపీ లడాయి" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలోని సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ. 15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని ఆరోపించారు. బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని, దీంతో ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలపై తీవ్ర ప్రభావం పడుతోందని అన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయాలని, లేనిపక్షంలో దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్, జిల్లా కార్యదర్శి పుణ్య నాయక్, మీడియా కన్వీనర్ రామారావు, మహిళా మోర్చా అధ్యక్షురాలు సముద్రాల గాయత్రి, యువ మోర్చా అధ్యక్షుడు జుజ్జూరు మోహనకృష్ణ, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాకేష్ బాబు, ఎస్టీ మోర్చా అధ్యక్షురాలు స్వాతి, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### విద్యార్థులకు మద్దతుగా బీఆర్ఎస్ నిరసన.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ల పంపిణీ





**పాల్వంచ, జూలై 24 (తెలంగాణ వాణి):**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని పాల్వంచలో మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇన్‌చార్జ్ వనమా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం సేవా కార్యక్రమాలతో పాటు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేటీఆర్ పిలుపు మేరకు వ్యక్తిగత వేడుకలకు బదులుగా విద్యార్థుల భవిష్యత్తుకు మద్దతుగా, ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రధాన రహదారిపై నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులే దేశ భవిష్యత్తని, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై దాడులు చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు అనంతరం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పూసల విశ్వనాథం, మల్లెల శ్రీరామ్‌మూర్తి, ముత్యాల ప్రవీణ్, బట్టు మంజుల, జూపెల్లి దుర్గాప్రసాద్, మిరియాల అలివేలుతో పాటు పార్టీ నాయకులు, మహిళా విభాగం, విద్యార్థి విభాగం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

### అనాథ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ చేసిన టీబీజీకేఎస్ నాయకులు

**కొత్తగూడెం సింగరేణి, జూలై 24 (తెలంగాణ వాణి):**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి కేటీఆర్ జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కాపు కృష్ణ మాట్లాడుతూ కేటీఆర్‌కు 50వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుడిగా ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ ప్రజలకు మరింత సేవ చేసేలా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, సెంట్రల్ కమిటీ సభ్యులు బోరింగ్ శంకర్, కాగితపు విజయ్ కుమార్, రాజ్ కుమార్, దేవ్ సింగ్, షణ్ముఖ్, సిద్దు, సోహెల్, అమన్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

### ప్రత్యేక పూజలు.. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ



**లక్ష్మీదేవిపల్లి, జూలై 24 (తెలంగాణ వాణి):**
బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని లక్ష్మీదేవిపల్లి మండలంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ ఆలయంలో కేటీఆర్ పేరిట ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి, ఆయన ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ప్రార్థించారు. అనంతరం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేసి సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, మైనార్టీ అధ్యక్షుడు ఇక్బాల్ పాషా, మాజీ సర్పంచ్ తాడూరి రజాక్, ప్రశాంతినగర్ ఉపసర్పంచ్ ఎర్రబడి శ్రీను, వార్డు సభ్యుడు శ్రీకాంత్ నాయక్తో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీక్‌పై మహిళా సమాఖ్య నిరసన

**కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్**




**కొత్తగూడెం, జూలై 24 (తెలంగాణ వాణి):**
నీట్ పేపర్ లీక్ ఘటనలను నిరసిస్తూ, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై జరిగిన దాడిని ఖండిస్తూ భారత మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య నాయకురాలు మున్నా లక్ష్మి కుమారి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా జరుగుతున్న నీట్ పేపర్ లీక్ ఘటనలు విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణలో లోపాల వల్ల విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నమ్మకం దెబ్బతింటోందని, అనేక మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని పేర్కొన్నారు. జంతర్ మంతర్ వద్ద తమ హక్కుల కోసం శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై పోలీసుల చర్య ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆమె విమర్శించారు. నీట్ పరీక్షల నిర్వహణలో జరిగిన వైఫల్యాలకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పేపర్ లీక్ ఘటనపై నిష్పక్షపాత విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు, మహిళా కార్పొరేటర్లు, మహిళలు పాల్గొన్నారు.

## ఏరియాలో ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జీఎంతో సమావేశం -- 10 డిమాండ్ల వినతిపత్రం**




**కొత్తగూడెం, జూలై 24 (తెలంగాణ వాణి):**
కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్‌తో ఐఎన్‌టీయూసీ కొత్తగూడెం స్ట్రక్చర్ సభ్యులు సమావేశమై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి 10 అంశాలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రాజక్ మాట్లాడుతూ, ఉద్యోగుల భద్రత, సంక్షేమం, పని పరిస్థితుల మెరుగుదలకు సంబంధించి పలు సమస్యలను జీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రధానంగా ఆర్‌సీహెచ్‌పీ జంక్షన్ బ్రిడ్జి నుంచి పీవీకే మ్యాగజైన్ రోడ్డు వరకు లైటింగ్, రేడియం స్టిక్కర్ల ఏర్పాటు, వర్క్‌షాప్‌లో ఈవోటీలు, ఫోర్క్‌లిఫ్టర్, అదనపు మ్యాన్‌పవర్, స్టోర్స్‌లో జూనియర్ అసిస్టెంట్ నియామకం, జీవీటీసీలో ఆర్వో ప్లాంట్, తాగునీరు, మహిళలు-పురుషుల కోసం ప్రత్యేక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే 72 మంది ఉద్యోగులకు విధిస్తున్న పీనల్ రెంట్ నిలిపివేయడం, జీఎం కార్యాలయంలో క్యాంటీన్ ఏర్పాటు, రామవరం డిస్పెన్సరీలో వైద్యుడి నియామకం, రోడ్లపై వాటర్ స్ప్రే, డీఎల్ఆర్ కార్మికులకు తాగునీటి సదుపాయం, చెక్‌పోస్ట్ వద్ద ఏసీ గది నిర్మాణం, న్యూ ఏరియా వర్క్‌షాప్‌కు సెక్యూరిటీ గార్డు నియామకం, కాలనీల్లో ఫాగింగ్, పారిశుద్ధ్య చర్యలు, మిషన్ భగీరథ పనుల వల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎండీ రజాక్, నాగార్జున, రాజశేఖర్‌తో పాటు అధికారులు, పర్సనల్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను సన్మానించిన సింగరేణి అధికారుల సంఘం

- పే అప్‌గ్రేడేషన్, పీఆర్పీ అమలుకు ఆదేశాలపై కృతజ్ఞత
- తాడిచర్ల బ్లాక్-2 కేటాయింపునకు ధన్యవాదాలు




కొత్తగూడెం సింగరేణి(    )= సింగరేణి అధికారులకు పే అప్‌గ్రేడేషన్, పీఆర్పీ అమలుకు సింగరేణి యాజమాన్యానికి ఆదేశాలు ఇచ్చినందుకు, అలాగే సింగరేణి సంస్థకు తాడిచర్ల బ్లాక్-2 కేటాయించినందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని సింగరేణి అధికారుల సంఘం తరఫున శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా సీఎంఓఏఐ ఎస్‌సీసీఎల్ బ్రాంచ్ అధ్యక్షులు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ, అధికారుల సంక్షేమానికి, సంస్థ అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి తీసుకున్న చొరవకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్పొరేట్ ఏరియా అధికారుల సంఘం అధ్యక్షుడు ఎస్. వెంకటచారి, సెక్రెటరీ కే. కేశవరావు, ఎస్‌సీసీఎల్ బ్రాంచ్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్, కార్పొరేట్ జాయింట్ సెక్రెటరీ ఏ. హరి ప్రసాద్, డాక్టర్ కె. మాలతి, డాక్టర్ కాలేశ్వర్, బీఈసీ మెంబర్ ఎం. రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఖతార్‌లో భారత రాయబారిగా తెలంగాణ వ్యక్తి

: ఖతార్‌లో నూతన భారత రాయబారిగా తెలంగాణకు చెందిన వ్యక్తి నియమితులయ్యారు. సీనియర్ దౌత్యవేత్త డాక్టర్ కె. శ్రీకర్ రెడ్డిని ఖతార్ నూతన భారత రాయబారిగా నియమిస్తున్నట్టు భారత విదేశాంగ శాఖ (వీజూూ) అధికారిక ప్రకటన విడుదల చేసింది. 2001 ఐఎఫ్ఎస్ (×ఖీూ) బ్యాచ్‌కు చెందిన శ్రీకర్ రెడ్డి, ప్రస్తుతం శాన్ ఫ్రాన్సిస్కోలో భారత కాన్సుల్ జనరల్‌గా సేవలందిస్తున్నారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన శ్రీకర్ రెడ్డి విద్యాభ్యాసం అంతా ఇక్కడే సాగింది. వరంగల్‌లోని ప్రముఖ కాకతీయ వైద్య కళాశాల (ఖవీజ) నుంచి ఆయన ఎంబీబీఎస్ (వీదీదీూ) డిగ్రీని పూర్తి చేశారు. వైద్య విద్య అనంతరం ఇండియన్ ఫారిన్ సర్వీస్‌కు ఎంపికైన ఆయన దౌత్యరంగంలో పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. గతంలో హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్టు అధికారిగా (ౄూ) కూడా విశేష సేవలందించిన శ్రీకర్ రెడ్డి, ఇప్పుడు ఖతార్ వంటి కీలక గల్ఫ్ దేశంలో భారత రాయబారిగా నియామకం కావడం తెలంగాణకు గర్వకారణంగా నిలిచింది.

# నీట్ పేపర్ లీక్,జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై లాఠీచార్జ్‌ను ఖండిస్తూ బీఎస్పీ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన

- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలి.
- అడ్వకేట్ పల్లె ప్రశాంత్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

**కరీంనగర్:జులై 24 (తెలంగాణ వాణి)**
దేశ భవిష్యత్తును నిర్మించే విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని,నీట్ ప్రశ్నపత్రం లీక్ ఘటనకు పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) కరీంనగర్ జిల్లా కమిటీ తీవ్రంగా ఆరోపించింది. నీట్ పేపర్ లీక్ ఘటనపై పారదర్శక విచారణ జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌ను తీవ్రంగా ఖండిస్తూ కరీంనగర్ నగరంలోని గీత భవన్ చౌరస్తాలో బీఎస్పీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ పల్లె ప్రశాంత్ గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ,దేశంలో అత్యంత కీలకమైన ప్రవేశ పరీక్ష అయిన నీట్ నిర్వహణలో జరిగిన వైఫల్యం వల్ల లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యారని అన్నారు. సంవత్సరాల పాటు కష్టపడి చదివిన విద్యార్థుల ఆశలు ఒక్కసారిగా దెబ్బతిన్నాయని, పరీక్షలపై ప్రజల్లో విశ్వాసం దెబ్బతినడం చాలా ఆందోళనకరమైన విషయమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తు కోసం




న్యాయం కోరుతూ రాజ్యాంగబద్ధంగా, శాంతియుతంగా ఆందోళన చేస్తే వారితో చర్చించి సమస్యలు పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, వారికి సమాధానం చెప్పకుండా పోలీసులతో లాఠీచార్జ్ చేయించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కు అని, ఆ హక్కును కాలరాయడం తగదని పేర్కొన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మరియు కేంద్ర విద్యాశాఖ మంత్రి ఈ ఘటనపై తమ నైతిక బాధ్యత వహించిన రాజీనామా చెయ్యాలి దేశ ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్‌కు కారణమైన అసలు సూత్రధారులను గుర్తించి కఠినంగా శిక్షించకపోతే భవిష్యత్తులో కూడా ఇలాంటి ఘటనలు పునరావృతమయ్యే ప్రమాదం ఉందన్నారు. జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య అనేది ధనిక, పేద అనే తేడా లేకుండా ప్రతి విద్యార్థికి సమాన అవకాశాలు కల్పించే వ్యవస్థ కావాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, నిష్పాక్షికత, భద్రతను ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకోవాలని, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు బాధ్యులపై చర్యలు తీసుకుని విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు . విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడే ప్రభుత్వ విధానాలను బీఎస్పీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని స్పష్టం చేసింది. బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ, విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని, విద్యార్థుల పక్షాన బీఎస్పీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్,జోన్ ఇంచార్జ్ కళ్లేపల్లి రాజేందర్,కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ అక్కి బాలకిషన్,దొడ్డే శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాలి తిరుపతి,జిల్లా కార్యదర్శి ఇల్లందుల రమేష్,జిల్లా కోశాధికారి కళ్లేపల్లి తిరుపతి,జిల్లా లోని నాలుగు అసెంబ్లీ ఇంచార్జ్ అంబాల ప్రభాకర్,బడుగు కిషన్,మాతంగి మల్లయ్య, నియోజకవర్గాల అసెంబ్లీ అధ్యక్షులు ఉల్లెందుల మహేష్,కంపెల్లి రాజు,కుమ్మరి సంపత్ ,సీనియర్ నాయకులు మారేపల్లి మొగిలయ్య,పార్టీ వివిధ హోదాలోని బాధ్యులు కనకం రఘు,దేవినూరి భాస్కర్,సదానందం,మచ్చ సంపత్,కడపల శ్రీశైలం,కట్ట రాజన్న,బడుగు లక్ష్మి,సిరిసిల్ల అంజయ్య,రామ్ రాజేశం,అనిల్,పవన్,సన్నీ,అంబాలా అజయ్,బివిఎఫ్ శివ,సోషల్ మీడియా మ్యాక సాయి,మంద జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగును మరింతగా పెంచాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా

- పభుత్వం అందిస్తున్న రాయితీలను రైతులకు వివరించాలి.
- లాభాలు అందుకున్న రైతులతో తరగతులు చెప్పించాలి.
- తోటల సందర్శనకు తీసుకెళ్లాలి.

**కరీంనగర్:జులై 24 (తెలంగాణ వాణి ప్రతినిది)**
దీర్ఘకాలంగా లాభాలు అందించే ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసేలా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి,ఆయా శాఖల అధికారులతో ఆయిల్ ఫాం సాగు పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై సమావేశం నిర్వహించారు. జిల్లాలో ఆయిల్ ఫాం సాగు విస్తీర్ణం,నిర్దేశించుకున్న లక్ష్యం తెలుసుకున్నారు. రైతువేదికల ద్వారా, గ్రామపంచాయతీల ద్వారా ఆయిల్ ఫామ్ సాగుతో కలిగే లాభాలు, ప్రభుత్వ రాయితీలను రైతులకు వివరించాలని సూచించారు. మండలాల వారీగా, గ్రామాల వారీగా ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న, సాగుకు ఆసక్తి ఉన్న రైతుల వివరాలు



తయారు చేయాలని ఆదేశించారు. ఎల్ నినో - వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఆయిల్ ఫామ్ సాగు రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని.. సాగు విస్తీర్ణం పెంచేలా చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైతే జిల్లాలోనే ఆయిల్ ఫామ్ నర్సరీకి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ సాగు చేస్తూ లాభాలు పొందుతున్న రైతుల తోటల వద్దకు సాగుకు ఆసక్తి ఉన్న వారిని తీసుకెళ్లి అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాలో ఏఈవోలకు 25 ఎకరాల చొప్పున టార్గెట్ నిర్దేశించి చేరుకునేలా పర్యవేక్షించాలన్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి జిల్లాకు మరిన్ని మొక్కలు తెప్పిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో గత నాలుగేళ్లలో 2640 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించామని..ఈ ఏడాది వెయ్యి ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఇప్పటి వరకు 767 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేశామని .. అందులో 474 ఎకరాలకు సంబంధించిన రైతులు.. 90 శాతం సబ్సిడీ పోను ఒక్కో మొక్కకు 20 చెల్లించారని అధికారులు.. కలెక్టర్ కు విన్నవించారు.

ఇప్పటివరకు 180 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ మొక్కలు నాటించామని.. మరో 170 ఎకరాల్లో త్వరలోనే మొక్కలు నాటించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలకు నీటిని అందించేందుకు ఎస్సీ ఎస్టీ రైతులకు 90 శాతం, సన్న కారు రైతులకు 80 శాతం, సాధారణ రైతులకు 70 శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జిల్లాలో 450 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంట కోతకు రాగా 850 మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చినట్లు అధికారులు వివరించారు. ఒక్కో టన్నుకు రూ.23,783 చెల్లిస్తున్నామ ని వారం రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేస్తున్నట్లు అధికారు లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి తదితరు లు పాల్గొన్నారు.

# కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి

**జూలై 28 ధర్నాను జయప్రదం చేయండి: టీయూసీఐ పిలుపు**

**తల్లాడ, జూలై 24 (తెలంగాణ వాణి):**
అసంఘటిత రంగ కార్మికులకు నెలకు కనీస వేతనం రూ.26,000 ఉండేలా ప్రభుత్వం జీవో జారీ చేసి, సమగ్ర చట్టాన్ని రూపొందించడంతో పాటు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని టీయూసీఐ (ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా) నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు తల్లాడ మండల కేంద్రంలో శుక్రవారం విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల తెలంగాణ హమాలి అండ్ మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, రైస్, దాల్, ఆయిల్, ఫ్లోర్, విత్తన శుద్ధి, స్పిన్నింగ్, జిన్నింగ్, డిస్టిలరీస్ అండ్ బ్రేవరీస్, మార్కెట్లు తదితర మిల్లులు, సంస్థలు, షాపుల్లో పనిచేస్తున్న గుమస్తాలు, ఆపరేటర్లు (మేస్త్రీలు), దినసరి కూలీలు, బట్టీలపై పనిచేసే మహిళా కార్మికులు, వాచ్‌మెన్లకు చట్టబద్ధమైన హక్కులు అమలు




కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్యాక్టరీస్ యాక్ట్, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, ప్రమాద నష్టపరిహారం, బోనస్ వంటి కార్మిక చట్టాలను తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 10 మంది కార్మికులు పనిచేసే సంస్థల్లో ఈఎస్ఐ, 20 మందికి పైగా పనిచేసే సంస్థల్లో పీఎఫ్ అమలు చేయాల్సి ఉన్నప్పటికీ, యజమానులు ఈ నిబంధనలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. లేబర్ వెల్ఫేర్ ఫండ్ చెల్లింపు, మస్టర్ రోల్స్ నిర్వహణ వంటి నిబంధనలు కూడా అమలు కావడం లేదన్నారు. కార్మిక చట్టాల అమలును పర్యవేక్షించాల్సిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కార్మికులు సంఘటితంగా ఉన్న చోట మాత్రమే కొంతమేర హక్కులు అమలవుతున్నాయని, మిగతా చోట్ల యజమానుల ఇష్టారాజ్యం కొనసాగుతోందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ప్రస్తుత వేతనాలతో హమాలీ, మిల్ కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే కార్మికుల డిమాండ్లను పరిశీలించి అమలు చేయాలని, జూలై 28న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాకు వివిధ రంగాల హమాలీ, మిల్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో టీయూసీఐ ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియా, హమాలీ కార్మికులు జి. కృష్ణ, జి. నర్సారావు, డి. నరేష్, శ్రీనివాస్, రాంబాబు, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, రాఘవ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణను మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు



**తల్లాడ, జూలై 24 (తెలంగాణ వాణి):**
కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ను టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ నారపోగు వెంకటేశ్వర్లు శుక్రవారం ఖమ్మంలోని డీసీసీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇటీవల టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నియామకం పొందిన నారపోగు వెంకటేశ్వర్లును డీసీసీ అధ్యక్షుడు ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ నాయకత్వానికి, ముఖ్యంగా డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్‌కు నారపోగు వెంకటేశ్వర్లు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాపా అప్పయ్య, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## రెడ్డిగూడెంలో నూతన ఎన్ఎస్పీ కాలువ పనులను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**తల్లాడ, జూలై 24 (తెలంగాణ వాణి):**
రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం సాయంత్రం తల్లాడ మండలం రెడ్డిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎన్ఎస్పీ (నాగార్జునసాగర్ ప్రాజెక్ట్) కాలువ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్న ఉప ముఖ్యమంత్రి, పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు సాగునీరు సకాలంలో అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం, సాగునీటి వసతుల కల్పన, తాగునీటి సమస్యల పరిష్కారం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం గ్రామ సర్పంచ్ తిరుమలరావు, నాయకులు పైడిపల్లి రవి, మండల నాయకులు, రైతులు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో ఎలుగుబంటి మృతి.. ముగ్గురు నిందితుల అరెస్ట్

**తల్లాడ రిజర్వ్ ఫారెస్ట్ ఘటనలో దర్యాప్తు ముమ్మరం**



**తల్లాడ, జూలై 24 (తెలంగాణ వాణి):**
తల్లాడ రేంజ్ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్‌లో విద్యుత్ షాక్‌కు గురై ఓ ఎలుగుబంటి (స్లాత్ బేర్) మృతి చెందిన ఘటనలో అటవీ శాఖ దర్యాప్తులో కీలక పురోగతి సాధించింది. కేసుకు సంబంధించి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని న్యాయస్థానం ముందు హాజరుపరిచినట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు.దర్యాప్తు ఆధారంగా అజ్మీరా నాగరాజు, దేవనబోయిన వెంకట నరసింహారావు, అజ్మీరా రమేష్లను నిందితులుగా గుర్తించి కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. అనంతరం వారిని గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచగా, తదుపరి చట్టపరమైన చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఈ కేసులో మరికొందరి ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు ఉన్నందున అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, దర్యాప్తు ప్రయోజనాల దృష్ట్యా ప్రస్తుతం మరిన్ని వివరాలు వెల్లడించడం సాధ్యం కాదని అధికారులు తెలిపారు.వన్యప్రాణులను హతమార్చడం, వాటికి హాని కలిగించడం, అడవుల్లో అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీవ్రమైన నేరాలని అటవీ శాఖ హెచ్చరించింది. ఇటువంటి నేరాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.అక్రమ వేట, విద్యుత్ తీగల ఏర్పాటు లేదా వన్యప్రాణులకు హాని కలిగించే అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే సమీప అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని మీడియా ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు అటవీ శాఖ విజ్ఞప్తి చేసింది. వన్యప్రాణులు, అటవీ సంపద పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంది.ఈ దర్యాప్తులో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జి. ఉమ ఆధ్వర్యంలో డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు పీ. సురేష్ కుమార్, జి. బాలాజీ, ఎఫ్ఎస్ఓ కిశోర్ కుమార్, ఎఫ్‌బీఓలు ఎం.డి. అజమ్ అలీ, బి. భీమా, శ్రీకాంత్, సిద్ధారావు, ఎన్. రమేష్, ఉమామహేశ్వరరావు, జేఏ ఎస్.కే. పాషా, సీఓ నాగరాజు, డ్రైవర్లు శ్రీనివాస్, కృష్ణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

**సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు**



**ఏటూరునాగారం, జూలై 24(తెలంగాణ వాణి):**
బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ రామారావు (కేటీఆర్) 50వ జన్మదినాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు ఏటూరునాగారం మండల కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం నుంచి రాష్ట్ర అభివృద్ధి వరకు కేటీఆర్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఆర్భాటాలకు దూరంగా ఉండి సేవా కార్యక్రమాలు మాత్రమే నిర్వహించాలని ఆయన ఇచ్చిన పిలుపు మేరకు ఏటూరునాగారం సామాజిక ఏరియా ఆసుపత్రిలో బాలింతలకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణీ చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 20 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.
అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జీయూపీఎస్)లో పేద విద్యార్థులకు ప్రత్యేకంగా చికెన్ భోజనం ఏర్పాటు చేసి వడ్డించారు. కేటీఆర్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలని, యువత, రైతులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి
## జాతీయ పరీక్షల సంస్థను రద్దు చేయాలి

**డిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జీకి నిరసనగా ఏటూరునాగరంలో బంద్**

**విజయవంతం**

**-- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్. రవి**




**ఏటూరునాగారం, జూలై 24 (తెలంగాణ వాణి):**
ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీని నిరసిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ)ను రద్దు చేసి పారదర్శకమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐతో పాటు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఏటూరునాగారం మండల కేంద్రంలో నిర్వహించిన పాఠశాలలు, కళాశాలల బంద్ విజయవంతమైంది.
ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ఎల్. రవి మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై పోలీసులు లాఠీచార్జీ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. విద్యార్థుల గొంతును అణచివేయడం ద్వారా సమస్యలు పరిష్కారం కావని, కేంద్ర ప్రభుత్వం వెంటనే తన నిర్బంధ వైఖరిని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.
జాతీయ స్థాయిలో పరీక్షల నిర్వహణలో వరుసగా చోటుచేసుకుంటున్న అవకతవకలు, ప్రశ్నపత్రాల లీకులు, పారదర్శకత లోపాలు లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును అనిశ్చితిలోకి నెడుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, జాతీయ పరీక్షల సంస్థను రద్దు చేసి విద్యార్థుల ప్రయోజనాలకు అనుగుణంగా విశ్వసనీయమైన, పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.
ఏటూరునాగారం ప్రాంతంలోని కళాశాల విద్యార్థులు బంద్‌కు విశేషంగా సహకరించి విజయవంతం చేసినందుకు వారికి టి.ఎల్. రవి కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణ కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

- **ఢిల్లీలో విద్యార్థులపై దాడులపై సమగ్ర విచారణ జరపాలి -- పీవైఎల్ డిమాండ్**
- **రాష్ట్రవ్యాప్త బంద్‌లో భాగంగా మొగళ్లగుప్ప పాఠశాల బంద్**
- **పీవైఎల్ జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ**




**అశ్వరావుపేట/ములకలపల్లి, జూలై 24 (తెలంగాణ వాణి):** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని ప్రగతిశీల యువజన సంఘం (పీవైఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కోర్సా రామకృష్ణ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్‌లో భాగంగా శుక్రవారం ములకలపల్లి మండలంలోని మొగళ్లగుప్ప పాఠశాలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ విద్యారంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని విమర్శించారు. వైద్య విద్యలో ప్రవేశం కోసం నీట్ పరీక్ష రాసిన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. నీట్ ప్రశ్నపత్రం లీక్ కావడంతో విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొందని, ఈ ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం బాధాకరమన్నారు. ఈ ఘటనలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కోరారు. అలాగే, నీట్ పేపర్ లీక్ కారణంగా ఆత్మహత్యలకు పాల్పడిన విద్యార్థుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం రూ.1 కోటి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ)ను తక్షణమే రద్దు చేసి, పారదర్శకమైన పరీక్షా వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఢిల్లీలో విద్యార్థులు, యువతపై జరిగిన పోలీసుల దాడులపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపించాలని, వీబీఎస్ఏ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై పోలీసుల దాడులు ఆపకపోతే దేశవ్యాప్తంగా యువత పెద్ద ఎత్తున ఉద్యమిస్తుందని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్థులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కూడా ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల, ప్రజాసంఘాల నాయకులు పొట్ట రమేష్, కోర్సా రాంబాబు, కోర్సా శ్రీకృష్ణ, మడకం నవీన్, ఉకే శివ, కాక రామకృష్ణ, సాగర్, మార్క్ బాబు, కార్తీక్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ఉద్యోగాలు సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్, ఐటీడీఏ ద్వారానే భర్తీ చేయాలి

- **అంగన్‌వాడీ అక్రమ బదిలీలు, పదోన్నతులపై సమగ్ర విచారణ జరపాలి**
- **బాధ్యులైన సీడీపీఓను విధుల నుంచి తొలగించాలి: ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు తుడుం దెబ్బ, ఏఎస్‌యూ వినతి**



**ఏటూరునాగారం, జూలై 24 (తెలంగాణ వాణి):**
ములుగు జిల్లా ఏటూరునాగారం ఐటీడీఏ అతిథి గృహంలో జాతీయ తెలంగాణ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను తుడుం దెబ్బ, ఆదివాసీ విద్యార్థి సంఘం (ఏఎస్‌యూ) జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆదివాసీల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ జాతీయ ఉపాధ్యక్షుడు పొడెం బాబు, ఏఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి మాట్లాడుతూ, ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లోని 29 శాఖల్లో 155 రకాల ఉద్యోగాలను సింగిల్ లైన్ అడ్మినిస్ట్రేషన్, జీవో నెం.57 ప్రకారం ఐటీడీఏ ద్వారానే భర్తీ చేయాల్సి ఉన్నప్పటికీ అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆదివాసీ నిరుద్యోగ యువత తీవ్రంగా నష్టపోతోందని పేర్కొన్నారు.కేంద్ర, రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖల ద్వారా వెంటనే ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేసి, అవసరమైతే ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి నియామకాలు చేపట్టాలని ఎస్టీ కమిషన్ చైర్మన్‌ను కోరారు.అలాగే ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసులపై అటవీ శాఖ అధికారులు దాడులు చేయడం, కేసులు నమోదు చేయడం వంటి ఘటనలపై తెలంగాణ ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేసి, ఆదివాసీల హక్కులను పరిరక్షించే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన గిరిజనుల్లో అర్హులైన వారికి రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని కోరారు.

**అంగన్‌వాడీ అక్రమ బదిలీలు, పదోన్నతులపై విచారణ జరపాలి**
ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లో అంగన్‌వాడీ టీచర్లు, వర్కర్ల నియామకాలు, బదిలీలు, పదోన్నతుల్లో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని ఆదివాసి హక్కుల పోరాట సమితి నాయకులు ఆరోపించారు. పాప్కాపురం, మానసపల్లి తదితర ప్రాంతాల్లో నిబంధనలను పక్కనపెట్టి అక్రమాలకు పాల్పడి అర్హులైన స్థానిక ఆదివాసీ మహిళలకు అన్యాయం జరిగిందని విమర్శించారు.భారత రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో అమలులో ఉన్న జి.ఓ.ఎంఎస్. నెం.183 (27-07-1987) ప్రకారం స్థానిక ఆదివాసీలకే ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాల్సి ఉండగా, ఇటీవల విడుదల చేసిన అంగన్‌వాడీ టీచర్, వర్కర్ నియామకాల నోటిఫికేషన్‌లో ఆ నిబంధనలు పాటించలేదని ఆరోపించారు.ఏటూరునాగారం, మంగపేట, తాడ్వాయి, గోవిందరావుపేట, వాజేడు మండలాల్లోని ఏజెన్సీ గ్రామాలకు నాన్-షెడ్యూల్ ప్రాంతాల నుంచి నిబంధనలకు విరుద్ధంగా బదిలీలు, పదోన్నతులు కల్పించారని పేర్కొన్నారు. ఈ బదిలీలు, పదోన్నతులను వెంటనే రద్దు చేసి, బాధ్యులైన సీడీపీఓపై సమగ్ర విచారణ జరిపి విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.షెడ్యూల్ ప్రాంతాల్లో చదువుకున్న ఆదివాసీ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు దూరమవుతున్నాయని, దీనివల్ల వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో రాజ్యాంగ పరిరక్షణలు, జీవో-183 నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేసి అంగన్‌వాడీ టీచర్, వర్కర్ పోస్టులను స్థానిక ఆదివాసీలతోనే భర్తీ చేయాలని కోరారు.ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తుడుం దెబ్బ, ఏఎస్‌యూ నాయకులు హెచ్చరించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు: కలెక్టర్ దివాకర టీఎస్

**ఖమ్మం, జూలై 24 (తెలంగాణ వాణి):**
జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లో నిర్వహించిన రోడ్డు భద్రత సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బ్లాక్‌స్పాట్లలో భద్రతా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రమాదాల కారణాలపై సమగ్ర అధ్యయనం చేసి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. ప్రతి నెల మూడో శుక్రవారం రోడ్డు భద్రతపై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఖమ్మం, కల్లూరు, మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా పట్టణాల్లో వీధి




వ్యాపారాలకు రెడ్‌జోన్ ప్రాంతాలు గుర్తించాలని, మున్సిపల్ ప్రాంతాల్లో శాస్త్రీయ పార్కింగ్ విధానం అమలు చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన



చర్యలు తీసుకోవడంతో పాటు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ముఖ్యఅతిథిగా మాజీ జడ్పిటిసి శ్రీలత**

**బూర్గంపాడు జూలై 24 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పుట్టిన రోజు సందర్భంగా సారపాక టౌన్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బూర్గంపాడు మండల మాజీ జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత హాజరైనారు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి కేకే కట్ చేసి కేటీఆర్ కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసినారు, కేటీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, ఇలాంటి పుట్టిన రోజుల వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఉన్నత పదవులు అధిరోహించాలని



కోరుకున్నారు, అనంతరం బూర్గంపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయటం జరిగింది, ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల



నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, మండల మహిళా నాయకులు, ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అబిమానులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు

## ఢిల్లీ లాఠీచార్జీకి నిరసన : తెలంగాణలో హోరెత్తిన విద్యార్థి సంఘాల బంద్..

**మధిర పాలిటెక్నిక్‌లో ఎంజీఎస్ఎస్ (మహాత్మా గాంధీ శాంతి సేన) ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్..**
**విద్యార్థుల గొంతు నొక్కితే సహించేది లేదు.**
**మధిర // జూలై: 24 (తెలంగాణ వాణి):-**
ఢిల్లీలో విద్యార్థులపై పోలీసులు జరిపిన అమానుష లాఠీచార్జీకి నిరసనగా నేడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు తలపెట్టిన బంద్ భగ్గుమంది.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలు, విద్యార్థుల గొంతు నొక్కే కుట్రలపై యువత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.బంద్‌లో భాగంగా ఖమ్మం జిల్లా మధిరలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.మధిర పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల,మరియు ప్రభుత్వ జూనియర్







కళాశాల,ప్రభుత్వ డిగ్రీ వ లో మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో విద్యార్థులు తరగతులను బహిష్కరించి సంపూర్ణ బంద్‌ను కొనసాగిస్తున్నారు.కళాశాల గేట్ల ముందు బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో మహాత్మా గాంధీ శాంతి సేన నాయకుడు మొగిలి శ్రీను పాల్గొని ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శాంతియుతంగా హక్కుల కోసం పోరాడుతున్న విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం హేయమైన చర్య అని,దేశంలో అప్రజాస్వామిక పాలన సాగుతోందనడానికి ఢిల్లీ ఘటనే నిదర్శనం అన్నారు.విద్యార్థుల గొంతు నొక్కితే సహించేది లేదు.తక్షణమే బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలి. లేదంటే రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత తీవ్రం చేస్తాం అని హెచ్చరించారు..

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన బిఆర్ఎస్ నాయకులు





**బూర్గంపహాడ్ జూలై 24 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 50వ జన్మ దినము పురస్కరించుకొని మండల కేంద్రంలో స్థానిక బిఆర్ఎస్ నాయకులు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు కే వి రమణ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రతి గ్రామపంచాయతీలో నర్సరీలు ఏర్పాటుచేసి విధిగా ప్రతి సంవత్సరం హరితహారం పేరుతో ప్రతి గ్రామంలో వేల సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమం ఉద్యమంల జరిగింది అని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ బాపు బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో తెలంగాణ వ్యవసాయ సంక్షేమ పథకాలు రైతుబంధు రైతు భరోసాలు , కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ , కాలేశ్వరం బ్యారేజ్ , కలెక్టరేట్లు, మెడికల్ కాలేజీలు, ఒంటరి మహిళలు వృద్ధులకు సామాజిక పింఛన్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. భారతదేశంలో తెలంగాణ అత్యధిక వరి దిగుబడి తో అన్నపూర్ణ రాష్ట్రంగా అవతరించిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన లో అభివృద్ధి సంక్షేమం శూన్యం అని ఎద్దేవా చేశారు . రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని తెలంగాణ అభివృద్ధి పదంలో పయనించాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం కావాలని వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారని ప్రజల ఆకాంక్షను ఈ సందర్భంగా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ నాయకులు ఇసంపల్లి వెంకటేశ్వర్లు కే వి రమణ కేసుపాక భూబమ్మ తోకల శ్రీనివాసరావు బర్ల సత్యనారాయణ ఎస్.కె అబ్దుల్ ఘని , తగర్ష దుర్గాప్రసాద్, గాడిద దామోదర్, కేసుపాక రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

## వర్గ పోరాటాల ద్వారానే పార్టీ నిర్మాణం: సీపీఎం

### నీట్ పేపర్ లీకేజీకి విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి: సీపీఎం డిమాండ్






**మధిర/ఎర్రుపాలెం, జూలై 24 (తెలంగాణ వాణి):**
ఎర్రుపాలెం మండలం భీమవరం గ్రామంలో సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. పార్టీ సీనియర్ నాయకుడు గొల్లపూడి పెద కోటేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించగా, జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య శిక్షణ తరగతులను ప్రారంభించారు.మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ, నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీకి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా కమిటీ సభ్యుడు షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ, కమ్యూనిస్టులు మతానికి వ్యతిరేకం కాదని, మతం పేరుతో జరిగే ఉన్మాద రాజకీయాలకు మాత్రమే వ్యతిరేకమని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యాలయానికి దాతలు 130 కుర్చీలు, 7 ఫ్యాన్లు విరాళంగా అందజేశారు. దాతలను పార్టీ నాయకులు అభినందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరాడంబరంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**శంకరపట్నం:జూలై 24 (తెలంగాణ వాణి)**
కరీంనగర్ జిల్లా శంకరప ట్నం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపం లో మండల బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను నిరాడంబరంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గంట మహిపాల్ కేకు కోసి జెడ్పీటీసీ మాజీ సభ్యులు లింగంపల్లి



శ్రీనివాసరెడ్డి, ప్రొద్దుటూరు సంజీవరెడ్డి లకు తినిపించారు. అనంతరం నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారం పై మౌనం వీడాలని,విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని బిజెపి వ్యతిరేక నినాదాలు చేస్తూ జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్టాండ్ నుండి తిరిగి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో హుజురాబాద్ ఏఎంసి మాజీ చైర్మన్ కల్లూరి పోచయ్య,వైస్ చైర్మన్ చౌడమళ్ళ వీర స్వామి,జిల్లా ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు,కేశవ పట్నం ఉప సర్పంచ్ ఆకు బత్తిని విజయ్ కుమార్, సర్పంచ్ లు తాళ్ల పెల్లి మొగిలి,కొయ్యడ పరుశరాములు,నెలవేణి మహేష్,మెడుల్లా ఐలయ్య, మాజీ సర్పంచ్ లు గుర్రం సంపత్,కలకుంట్ల రంజిత్ రావు,నాయకులు గుర్రం శ్రీకాంత్,పంజాల సంపత్, తాళ్లపల్లి శ్రీనివాస్, బి.పార్థసారథి,గొలిపెల్లి శ్రీనివాస్ ముఖ్య నాయకు లు తదితరులు పాల్గొ న్నారు.

# అక్షర యోధుల ఆపద్బాంధవుడు, అండగా నిలిచే 'ఆద్యుడు'

- జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతర పోరాటం
- సమాజ సేవలో విశిష్ట ముద్ర
- నాయకత్వకానికి ఆదర్శంగా నిలిచే నేతగా ప్రశంసలు.
- నేడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా జన్మదినం సందర్బంగా ప్రత్యేక కథనం

**వేములవాడ, జూలై 24 టతెలంగాణ వాణి ప్రతినిధి**
పదవిని ప్రతిష్ఠగా కాకుండా బాధ్యతగా భావించిన ప్పుడు నాయకత్వానికి అసలైన అర్థం తెలుస్తుంది. జర్నలిస్టుల సమస్యను తన సమస్యగా స్వీకరించడం, ఆపదలో ఉన్న సహచరుల కు ధైర్యంగా అండగా నిల వడం,సంఘ బలోపేతం కోసం నిరంతరం శ్రమించ డం,ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడం,సమాజ సేవలో ముందుండడం ఈ లక్షణాలన్నింటినీ తన వ్యక్తిత్వంలో మేళవించు కున్న గొప్ప నాయకుడు టీయూడబ్ల్యూజే లాయక్ పాషా.ఈ సందర్భంగా శనివారం ఆయన జన్మదినం పురస్కరించు కొని జిల్లా, రాష్ట్ర వ్యాప్తంగా పాత్రికేయులు,యూనియన్ నాయకులు, ప్రజాప్రతినిధులు,సామాజికవేత్తలు,అభిమానులు ఆయనకు హృద యపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన సీని యర్ జర్నలిస్ట్,ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ అయిన లాయక్ పాషా ప్రస్తుతం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్- 143) జాతీయ కౌన్సిల్ సభ్యుడు,రాష్ట్ర ఉపాధ్య క్షుడు,జిల్లా అధ్యక్షుడు, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు,వేములవాడ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహి స్తున్నారు.

**జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయం**
జర్నలిస్టు కుటుంబానికి ఏ కష్టం వచ్చినా ముందుగా స్పందించడం లాయక్ పాషా ప్రత్యేకత.ముఖ్యంగా జర్నలి స్టులకు ప్రమాదాలు,అనారో గ్యం,ఆర్థిక ఇబ్బందులు, వృత్తి పరమైన సమస్యలు,ఏ పరిస్థితి ఎదురైనా సహచ రులకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కా రానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటా రు.మీడియా అకాడమీ ద్వారా అందే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు చేరేలా స్వయంగా పర్యవేక్షించడం ఆయన సేవా నిబద్ధతకు నిదర్శనం.

**ఆపదలో భరోసా... కష్టకాలంలో చేయూత**
ఇటీవల అకాల మరణం చెందిన టీవీ9 రిపోర్టర్ గారదాసు ప్రసాద్ కుటుం బానికి అవసరమైన పత్రాల ను సిద్ధం చేయించి సంక్షేమ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవడం ఆయన




మానవీయ దృక్పథాన్ని చాటింది. బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా నిలిచిన తీరు జర్నలిస్టు సమాజం ప్రశంసలను అందుకుంది.

**సంఘాన్ని బలోపేతం చేసిన సమన్వయ కర్త**
జిల్లాలోని ప్రతి మండలానికి యూనియన్ కార్యకలాపా లను విస్తరించి సభ్యత్వ నమోదును విజయవంతం గా నిర్వహించారు. యువ జర్నలిస్టుల్లో సంఘ చైత న్యాన్ని పెంపొందిస్తూ, వేములవాడలో జిల్లా మహాసభను ఘనంగా నిర్వహించి మూడు జిల్లాల నాయకత్వాన్ని ఒకే వేదిక పైకి తీసుకురావడం ఆయన సమర్థ నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది.

**ప్రజల పక్షాన కలం...సమాజం కోసం సేవ**
ప్రజా సమస్యలను కథనాల రూపంలో వెలుగులోకి తీసుకు రావడమే కాకుండా వాటి పరిష్కారం కోసం అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు వారధిగా నిలుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ,చెట్ల పెంపకం, పరిశుభ్రత కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమా ల్లో చురుగ్గా పాల్గొంటూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

**రాజకీయాలకు అతీ తంగా ప్రజా ప్రయోజనం**





ప్రజల అవసరాలే ప్రాధా న్యంగా భావిస్తూ వివిధ రాజకీయ పార్టీల నాయకు లు,ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసి అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తు న్నారు.విభేదాలకు అతీతం గా ప్రజా ప్రయోజనాల కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగే నాయక త్వం ఆయన ప్రత్యేకత.

**'ఆపదలో ఆదుకునే అన్న'గా చిరస్థాయి గుర్తింపు**
"సంఘం అంటే పదవి కాదు...సేవ" అనే భావనతో నిరంతరం శ్రమిస్తున్న లాయక్ పాషా జర్నలిస్టుల హక్కులు,గౌరవం, సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్నారు.అందుకే సహచర పాత్రికేయులు ఆయనను ప్రేమగా "ఆపదలో ఆదుకునే లాయక్ భాయ్",అక్షర యోధుల ఆపద్బాంధవు డు",జర్నలిస్టుల నాయకు డు"గా అభివర్ణిస్తుంటారు.
వృత్తి విలువలను కాపాడు తూ సేవా స్ఫూర్తిని చాటు తూ యువతకు మార్గదర్శ కుడిగా,సహచరులకు ధైర్యంగా అండగా నిలుస్తు న్న లాయక్ పాషా మరెన్నో విజయ శిఖరాలు అధిరో హించాలని,ఆయురారోగ్యాలతో ప్రజాసేవను మరింత విస్తరించాలని జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా పాత్రికేయులు, యూనియన్ నాయకులు, అభిమానులు హృదయ పూర్వకంగా ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# అగ్రనేతల అరెస్టుకు నిరస నగా మండల కాంగ్రెస్ ధర్నా

**శంకరపట్నం:జూలై 24 (తెలంగాణ వాణి)**
నీట్ పేపర్ లీకేజీ పై దేశ రాజధా ని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు కేంద్ర ప్రభుత్వంపై నిరసనకు దిగారు. వారికి సంఘీభావం తెలుపుతూ ఈనెల 21 న జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నేతలు లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ వాద్రా నేతృత్వంలో ఇతర ప్రతిపక్షాల పార్టీల నాయకు లు కలిసి ప్రధానమంత్రి నివాసం సమీపంలో ధర్నా నిర్వహించారు.ఈ నేప థ్యంలో అక్కడి పోలీసులు ప్రధాని నరేంద్ర మోడీ నివాసం వైపు కాంగ్రెస్ నాయకులు దూసుకెళ్ళ కుండా భారీ భద్రత ఏర్పాటు చేసి అడ్డుకున్నా రు.అనంతరం రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ లతోపాటుగా ఇతర ఎంపీలను పోలీసులు అదుపులోనికి తీసుకొని తరలించారు.ఈ ఘటనలో రాహుల్ గాంధీకి స్వల్ప గాయాలయ్యాయి. దీంతో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం కరీంనగర్ జిల్లా, శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నం అంబేద్కర్ విగ్రహం సమీపంలో మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శాంతియుత ధర్నా నిరసనకు దిగారు. మోడీ హటావో, దేశ్ కి బచావో, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి పై వ్యతిరేక నినాదాలు చేశారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ వరకు జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి, టిపిసిసి మెంబర్, మండల మాజీ జెడ్పీటీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, డిసిసి కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎండి హిసాముద్దీన్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండలంలోని ప్యాక్స్ చైర్మన్లు గోపగోని బసవయ్య గౌడ్, గాజుల మహేష్, కీసర సంపత్, హుజురాబాద్ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, మండల ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు గొట్టే మధు, కొత్తగట్టు ఆలయ మాజీ చైర్మన్లు కోరం రాజిరెడ్డి, ఉప్పుగళ్ల మల్లారెడ్డి, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షులు మొలంగూరి సదానందం, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యారేజీల భవిష్యత్తుపై కేంద్రానికి లేఖ రాయాలి



ప్రస్తుతం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను ఎన్‌డీఎస్ఏ సూచనల ప్రకారం ఫ్రీ-ఫ్లో విధానంలోనే కొనసాగిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సెక్రెటేరియట్‌లో సాగునీటి శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బ్యారేజీల్లో మళ్లీ నీటిని నిల్వ చేయాలా? పంపింగ్ కార్యకలాపాలను పునఃప్రారంభించాలా? అనే అంశంపై ఏ నిర్ణయం తీసుకున్నా సంబంధిత సాంకేతిక సంస్థల లిఖితపూర్వక అభిప్రాయం తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భవిష్యత్ నిర్వహణ, నీటి నిల్వలు, పంపింగ్ కార్యకలాపాలపై స్పష్టమైన సాంకేతిక మార్గదర్శకాలు కోరుతూ కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జాతీయ డ్యామ్ భద్రతా సంస్థకు వెంటనే లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు.
కేంద్రానికి పంపే లేఖలో ఎన్‌డీఎస్ఏ నివేదికలోని కీలక సూచనలు, గత సాంకేతిక పరిశీలనలు, సంబంధిత ఆధారాలను జతచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు నీటి నిల్వలు, పంపింగ్ చేపట్టలేదో పూర్తి వివరాలతో వివరించాలని సూచించారు. అదే లేఖ ప్రతులను ఢిల్లీలోని తెలంగాణ రెసిడెంట్ కమిషనర్ ద్వారా జల్ శక్తి మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులకు నేరుగా అందజేయాలని ఆదేశించారు. ఎన్‌డీఎస్ఏ నివేదికలో ఉన్న ఫ్రీ-ఫ్లో నిర్వహణకు సంబంధించిన ప్రత్యేక సిఫార్సులపై స్పష్టత ఇవ్వలేదని అధికారులు వెల్లడించారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఎన్‌డీఎస్ఏ నివేదికలోని సంబంధిత భాగాలను యథాతథంగా అమలు చేయాలని.. కేంద్ర జల సంఘం నివేదికలు, గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ పరీక్షలు, ఫొటోలు, రాఫ్ట్ ఫౌండేషన్ కింద గుర్తించిన ఖాళీలు (క్యావిటీలు), ఇతర ఇంజినీరింగ్ ఆధారాలను సైతం జతచేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం బ్యారేజీల పునరుద్ధరణ కోసం ఎన్‌డీఎస్ఏ, కేంద్ర జల్ శక్తి శాఖ సూచించిన ప్రతి సాంకేతిక సిఫార్సును అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు.

**అన్నారం బ్యారేజీలోనూ రాఫ్ట్ ఫౌండేషన్ సమస్యలు**
బ్యారేజీల పునరుద్ధరణపై జరుగుతున్న అధ్యయనాల పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ తాజా జీపీఆర్ డేటా, ఇతర సాంకేతిక సమాచారం విశ్లేషణ చివరి దశలో ఉన్నదని తెలిపారు. అన్నారం బ్యారేజీ రాఫ్ట్ ఫౌండేషన్ కింద కూడా క్యావిటీలు ఉన్నట్లు గుర్తించినందున ప్రస్తుతం అక్కడ కూడా నీటిని నిల్వ చేయడం సాధ్యం కాదని అధికారులు వివరించారు. అందుబాటులో ఉన్న పరిశోధనల ఆధారంగా మేడిగడ్డ బ్యారేజీ పునరుద్ధరణకు సంబంధించిన కాన్సెప్ట్ డిజైన్ ఆగస్టు చివరి నాటికి సిద్ధమవుతుందని, ప్రాథమిక వ్యయ అంచనా సెప్టెంబర్ మధ్య నాటికి సిద్ధం చేస్తామని తెలిపారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించిన అదనపు సాంకేతిక విశ్లేషణలు మరో రెండు వారాల్లో పూర్తవుతాయని అధికారులు వెల్లడించారు. ఈ ప్రతిపాదనలను తదుపరి టెక్నికల్ ఓవర్‌సైట్ కమిటీ సమావేశంలో సమర్పించాలని మంత్రి ఆదేశించారు.

**పంపింగ్‌పై రాజకీయ ఒత్తిళ్లకు లొంగేది లేదు**
కేవలం నీరు దిగువకు ప్రవహిస్తోందనే కారణంతో పంపింగ్ సాధ్యం కాదని అధికారులు మంత్రికి వివరించారు. అవసరమైన ఎగువ నీటి మట్టం ప్రస్తుతం లేకపోవడంతో పంపింగ్‌కు అనుకూల పరిస్థితులు లేవని తెలిపారు. తాత్కాలిక చర్యలతో పంపింగ్ చేపట్టడం ఫలితం ఇవ్వకపోగా, బ్యారేజీల నిర్మాణ భద్రతకు మరింత ప్రమాదం కలిగించే అవకాశం ఉన్నదని అభిప్రాయపడ్డారు. దీనిపై మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రాజకీయ ఒత్తిళ్ల ఆధారంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోమని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ ఆధారాలు, సంబంధిత సాంకేతిక నిపుణుల సిఫార్సుల ఆధారంగానే తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే.. సమావేశంలో పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పురోగతిపైనా మంత్రి సమీక్ష నిర్వహించారు. నీటి కేటాయింపులు, ట్రిబ్యునల్ పరిధిలోని వివాదాలు ఇంకా పరిష్కారం కాకపోవడంతో ప్రస్తుతం డీపీఆర్ (డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్)ను ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కావడం లేదని అధికారులు వివరించారు. ఈ సమావేశంలో సాగునీటి శాఖ కార్యదర్శి ఈ.శ్రీధర్, టన్నెల్ నిపుణుడు కల్నల్ పరిక్షిత్ మెహ్రా, జాయింట్ సెక్రటరీ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వాణి ఎఫెక్ట్

### స్పీడ్ బ్రేకర్లకు మార్కింగ్ చేసిన నేషనల్ హైవే అథారిటీ

**శంకరపట్నం, జూలై 24 (తెలంగాణ వాణి)**
బేగ నిరోధకాలా లేక ప్రమాద కారకాలా? అనే శీర్షికన శుక్రవారం ప్రచురితమైన వార్తకి నేషనల్ హైవే అథారిటీ అధికారుల నుండి స్పందన లభించింది. దీంతో కేశవపట్నం అంబేద్కర్ సమీపంలో గల స్పీడ్ బ్రేకర్, తాడికల్ లోని రెండు స్పీడ్ బ్రేకర్లపై లైన్స్ తో మార్కింగ్ చేశారు. తెలంగాణ వాణి మండల ప్రతినిధి స్థానిక రోడ్డు భద్రత అధికారి ఎస్సై కటుకూరి శేఖర్ రెడ్డితో ప్రమాదాల నివారణ కోసం సంప్రదింపులు జరపగా శుక్రవారం ఎన్ హెచ్ ఏఐ అధికారులు గంటల్లో చర్యలు తీసుకొని స్పీడ్ బ్రేకర్లకు మార్కింగ్ చేశారు. దీంతో వాహనదారులు తెలంగాణ వాణి దిన పత్రికకు,రోడ్డు భద్రత అధి కారులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## బ్యారేజీల భవిష్యత్తుపై కేంద్రానికి లేఖ రాయాలి

ప్రస్తుతం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను ఎన్‌డీఎస్ఏ సూచనల ప్రకారం ఫ్రీ-ఫ్లో విధానంలోనే కొనసాగిస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సెక్రెటేరియట్‌లో సాగునీటి శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, సాంకేతిక నిపుణులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బ్యారేజీల్లో మళ్లీ నీటిని నిల్వ చేయాలా? పంపింగ్ కార్యకలాపాలను పునఃప్రారంభించాలా? అనే అంశంపై ఏ నిర్ణయం తీసుకున్నా సంబంధిత సాంకేతిక సంస్థల లిఖితపూర్వక అభిప్రాయం తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల భవిష్యత్ నిర్వహణ, నీటి నిల్వలు, పంపింగ్ కార్యకలాపాలపై స్పష్టమైన సాంకేతిక మార్గదర్శకాలు కోరుతూ కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖ, జాతీయ డ్యామ్ భద్రతా సంస్థకు వెంటనే లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రానికి పంపే లేఖలో ఎన్‌డీఎస్ఏ నివేదికలోని కీలక సూచనలు, గత సాంకేతిక పరిశీలనలు, సంబంధిత ఆధారాలను జతచేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు నీటి నిల్వలు, పంపింగ్ చేపట్టలేదో పూర్తి వివరాలతో వివరించాలని సూచించారు. పంపింగ్‌పై రాజకీయ ఒత్తిళ్లకు లొంగేది లేదు